# దారితప్పిన ప్రయాణం

**- బాలం వెంకట్రావు**

శ్రీధర్ నగరం వచ్చి నాలుగు సంవత్సరాలైంది. స్వస్థలం వెళ్లాలని ఎప్పట్నుంచో అనుకుంటున్నాడు. వీలుపడనేలేదు. ఇంతకాలానికి అవకాశం చిక్కింది. రేపే ప్రయాణం. ప్రయాణం పెట్టుకున్నప్పటినుంచీ అతనికి ఒకటే ఆరాటంగా ఉంది. ఎప్పుడెళ్లి తన ఊళ్లో వాలిపోదామా అనిపిస్తోంది. ఆ రాత్రి శ్రీధర్‌కు నిద్ర పట్టలేదు.

నగర జీవితం అంత యాంత్రికం, కృత్రిమం. ఎవరూ మనసువిప్పి మాట్లాడరు. లోపల ఒకటి పెట్టుకుని పైకి మరొకటి మాట్లాడతారు. అంతా నటన. ప్రేమ, ఆప్యాయతలు చూపేవాళ్ల సంగతెలాన్నా ఒక్క స్వచ్ఛమైన స్నేహితుడు కూడా కరువే. సంపాదన, సోకులూ అంతా కలిపి ఆధునిక జీవితం తప్ప మరేమీలేదు.

మరి సొంత ఊళ్లోనా? అబ్బో! అక్కడి జనాల్లో ఎంత ఆప్యాయత, ఏమి ప్రేమ! పిన్నిగారింటికెళ్తే తమ్ముళ్లు తనని వదలరు. కబుర్లు చెప్పుకుందామనే వారొకరు. ఆట పాటలనే వారొకరు. మరి మామయ్య ఇంటికెళ్తే ఇక చెప్పక్కర్లేదు. ఆటలే ఆటలు. నెగ్గడంకోసం పోటీలు. ఇంక స్నేహితులయితే అనం దానికి అంతేలేదు. పొరుగూరు తిరునాళ్లు, తీర్థాలు దగ్గర్నుంచి పట్నంలోని సినిమాలకి చెక్కేయడం వరకు స్నేహమంటే పడిచావడం. ఓహో! ఆ జీవితమే వేరు. సూరి ఏం చేస్తున్నాడో? ఇలా ఊహల్లో తేలిపోయాడు శ్రీధర్.

★★★

మరునాటి ఉదయం శ్రీధర్ బజారుకెళ్లి కొన్నిరకాల పళ్లు, తల్లికి మంచి చీర కొని తెచ్చాడు. ఊరి ప్రయాణం. రోజులో సగం. సాయంకాలం బస్సు బయలుదేరిన తరువాత చాలాసేపు ఉల్లాసంగా గడిపాడు. ఆ తరువాత నిద్రలోకి జారుకున్నాడు. తెలవారుతుండగా మెలకువ వచ్చి అద్దంలోంచి తొంగి చూసాడు శ్రీధర్. ఆ గాలీ, వాతావరణం ఎంతో హాయి అనిపించింది.

ఒకటి రెండు పల్లెటూళ్లు దాటగానే తన ఊరు సమీపించింది. శ్రీధర్‌లో ఉద్విగ్నత మొదలైంది.

హారన్ మోతతో స్టాండులో ఆగింది బస్సు. సూట్‌కేసు పట్టుకుని కిందకి దిగాడు శ్రీధర్. చుట్టూ తేరిపార చూసాడు. చాలా మార్పొచ్చింది అనుకున్నాడు.

నెమ్మదిగా నడక ఆరంభించాడు. కళ్లు ఇంత చేసుకుని ఇరువైపులా చూడసాగాడు. ఒకప్పుడు పెంకుటిళ్లు ఉండే స్థానంలో ఇప్పుడు భవనాలు. చిన్న దుకాణాల స్థానంలో పెద్ద షాపులు. భవనాల్లోంచి జనాల సందడి. షాపుల్లోంచి వీడియోలు, స్టీరియోల మోత. ఊరు అభివృద్ధి చెందిపోయింది అనుకున్నాడు ఆశ్చర్యంలో మునిగిపోతూ.

ఇంటికి చేరేటప్పటికి గుమ్మంలో తల్లి ఎదురు చూస్తోంది. సామాను కిందపెట్టి తల్లిని కౌగలించుకున్నాడు శ్రీధర్. ఆమె కుశలప్రశ్నలు వేసింది. తనేమో ఆమె ఆరోగ్యం గురించి అడిగాడు.

''ఏమిటిరా చిక్కిపోయావు?'' అంది దీర్ఘం తీస్తూ.

''ఏమీలేదు'' అన్నాడు శ్రీధర్ మామూలుగా. స్నానం అన్నీ ముగించేటప్పటికి టిఫిన్ తయారుచేసి ఉంచింది తల్లి. శ్రీధర్ టిఫిన్ తింటూ చుట్టాలు, స్నేహితులు ఎలా వున్నారంటూ పేరుపేరునా అడిగి తెలుసుకున్నాడు. ఆమె అన్నీ చెప్పి చివర్లో ఓ నిట్టూర్పు విడిచి ఊరుకుంది.

శ్రీధర్ బడలికతో మంచంమీద వాలిపోయాడు.

మధ్యాహ్నం దాటి పొద్దు పోయే సమయంలో మెలకువ వచ్చి లేచి కూర్చున్నాడు. తల్లి అన్నం పెడితే తిని బట్టలేసుకున్నాడు.

''అలా పిన్నివాళ్లింటికి వెళ్లొస్తాను'' అని బయలుదేరాడు. ఒక వీధి దాటి రెండో వీధిలోకి ప్రవేశించాక మూడిళ్ల తరువాత ఆగాడు శ్రీధర్. ఏదో మార్పు కనిపిస్తోంది అనుకున్నాడు. తీరాచూస్తే పక్కన మరొక గది కొత్తగా లేచింది పాడిగింపుగా. భవనం లోపల్నుంచి అరుపులు, వింత ధ్వనులు వినిపిస్తున్నాయి.

నెమ్మదిగా లోనికి నడిచాడు. హాలులో పిన్ని, తమ్ముడు నవీన్, చెల్లి రాధ, ఇంకా పిల్లలు... ఓ మూల కలర్ టీవీ. అందులోంచి క్రికెట్ మ్యాచ్. అంతా గందరగోళంగా ఉంది ఆ ప్రదేశం. క్షణం నిలబడి కుర్చీలో కూర్చున్నాడు శ్రీధర్. తన రాకని వాళ్లు అసలు గమనించినట్టే లేదు. టీవీ చూస్తున్నారు. అరుస్తున్నారు.

ఓసారి అనుకోకుండా పిన్ని ఇటు చూసి మళ్లీ కలర్ టీవీ కేసి తిరిగి మరల చప్పట్లు కొడుతూ తల తిప్పి ''ఏమిరా?'' అని మళ్లీ గిరుక్కున టీవీకేసి తల తిప్పి ''బాగా యేశాడు'' అంటూ అరిచింది.

''సిక్స్‌కొట్టు, ఫోర్ కొట్టరా'' నవీన్, రాధ ఒకటే కేరింతలు.

''ఎలా ఉన్నారు పిన్నీ?'' శ్రీధర్ నోటినుంచి వెలువడిన ఆ మాటలు ఆ హోరులో కలిసిపోయాయి. వీళ్లకి పరిసరాలే కనిపించడంలేదు గొణుక్కుంటూ కొంతసేపు అలాగే ఉండిపోయాడు శ్రీధర్.

ఎంత పాత చుట్టమైనా రాక రాక వచ్చినవాళ్లకి చెంబుతో నీళ్లిచ్చి కాళ్లు కడుక్కోమనడం, సాదరంగా ఆహ్వానించి కుశల ప్రశ్నలు వేయడం పరిపాటి. అది సహజం. కానీ అదేమీలేదు. అసలు తను ఎంత దూరాన్నుంచి వచ్చానన్న సంగతే వీళ్లకి పట్టలేదు అనుకున్నాడు చిరాగ్గా. ఇక అక్కడ ఉండలేక అసహనంతో బయటకి వచ్చేసాడు. (అదీ ఎవరూ గమనించలేదు)

''మామయ్య ఇంటికి వెళ్తే మంచిది'' అనుకున్నాడు మనసులో. వెంటనే నడక ఆరంభించాడు.

మామయ్య వర్క్ షాపులో ఏ స్కూటర్లో రిపేరు చేసుకుంటూ ఉంటాడు అని అనుకుంటూ ఇటూ అటూ చూసుకుంటూ ఆ వీధి దాటి ఒక సందులోకి మళ్లాడు. చిత్రంగా మామయ్యే కనబడ్డాడు. శ్రీధర్‌కి భలే సంతోషమేసింది. మామయ్య తనని చూసాడు. కానీ గబగబా ఇంట్లోకి వెళ్లిపోయాడు. శ్రీధర్‌కి అర్థంకాలేదు. బహుశా గుర్తు పట్టి ఉండడులే అని సరిపెట్టుకున్నాడు. కొంచెం నడిచి ఇంటిగుమ్మం ముందు నిలబడ్డాడు. గదిలో జనం కిటకిటలాడుతున్నారు. మామయ్య నిలబడి చూస్తున్నాడు. గదికి సెంటర్లో టీవీ. క్రికెట్ మ్యాచ్‌లో జోరుగా సాగుతోంది. హోరుగా వుంది.

మెల్లెక్కి గడప వద్ద నిలబడ్డాడు శ్రీధర్. పక్కనే వున్న మామయ్య వీపుమీద చేయి వేసాడు.

''ఉండ్రా అబ్బాయ్. ఆట మంచి పట్టులో వుంది'' అన్నాడు శ్రీధర్‌ని చూడకుండానే. శ్రీధర్ గతుక్కుమన్నాడు.

''అంత దూరాన్నుంచి వచ్చాననే లేదు వీళ్లకి'' అని పైకే అన్నాడు. అయినా ఆ మాటలు గాల్లోకి వెళ్లి తర్వాత ఆ హోరులో కలసిపోయాయి.

శ్రీధర్ కొద్దిసేపు అలాగే నిల్చుండి ఆ తరువాత తనే కల్పించుకుని అన్నాడు ''ఏం మామయ్యా! బావున్నారా?''

''ఆ... ఎప్పుడొచ్చావ్? అదిగో కొట్టాడ్రా దెబ్బ'' గట్టిగా అరిచాడు మామయ్య. గదిలో అంతా అరుపులు, ఈలలు...ఇంతలో టీవీ మీద బొమ్మ మారిపోయింది.

మరుసటిరోజున భోజనం చేసిన ఇంట్లోనే మంచం వాల్చుకుని పడుకున్నాడు. అప్పుడప్పుడు తల్లితో నగర విశేషాలు వివరిస్తూ పొరుగూర్లోని బంధువుల సమాచారం అడిగి తెలుసుకున్నాడు. శ్రీధర్‌కి ఇక అక్కడ వుండబుద్ధికాలేదు. ఆ రాత్రి బస్సుకే నగరం వెళ్లిపోదామని నిశ్చయించుకున్నాడు. సాయంకాలం అందరివద్దకు ఆఖరిగా ఒక రౌండు వేద్దామని బయలుదేరాడు. నిన్న వెళ్లిన క్రమంలోనే. ముందుగా పిన్ని ఇంటికి వెళ్లాడు. ఇప్పుడు కూడా నిన్నటిలాగే అందరూ టీవీ ముందు కూర్చుని చాలా సీరియస్‌గా ఉత్కంఠభరితమైన సీరియల్ చూస్తున్నారు.

''ఎవడ్రా జీ టీవీ పెట్టింది?'' గట్టిగా కేక వేశాడు మామయ్య.

''ఇంకెవరు మీ పుత్రరత్నం! అమ్మాయిల బొమ్మల కోసం'' ఓ మూల నుంచి స్త్రీ కంఠం.

''ఓహో అత్తయ్య అన్నమాట''. మనసులో అనుకున్నాడు శ్రీధర్.

''నేను స్కూటర్ రిపేరు చేస్తూ మధ్యలో ఆపి స్కోరు చూసి వెళ్తామని వచ్చాను'' అని అంటూ బయటికొచ్చి ''మళ్లీ కలుద్దాం అబ్బాయ్'' అని శ్రీధర్ వంక చూసి పరుగు లంకించుకున్నాడు మామయ్య. అతని ప్రవర్తనకు శ్రీధర్ మనసు చివుక్కుమంది.

ఇక్కడ వీళ్లు కూడా అదే పరిస్థితి. అప్పటి ఆప్యాయత, పలకరింపులు, మర్యాదలు అన్నీ ఏమైపోయాయి? వీళ్లు కూడా అదోలా తయారయ్యారు. ఏమైంది వీళ్లకు?

శ్రీధర్ ఇక అక్కడ వుండలేక రోడ్డుమీదికొచ్చేసాడు విసురుగా.

సందు చివరకొచ్చి నిలబడ్డాడు.

కనీసం స్నేహితుడు సూరి ఇంటికయినా వెళ్దాం అనుకుంటూ చెరువు దగ్గరకు నడిచాడు శ్రీధర్. రోడ్డుపక్కనే ఇల్లు కమ్ షాప్. కనీసం వీడితోనైనా కాసేపు మాట్లాడుకోవచ్చు అనుకున్నాడు.

రోడ్డు దాటి అవతలికి వెళ్లాడు. షాపుని చూసి ఆశ్చర్యపోయాడు. చిన్న రేడియో మెకానికల్ షాపు పెద్ద షాపు అయింది. సూరి షాపులో ఉన్నాడుగానీ జనం మధ్య. అంతా కస్టమర్ల మధ్య. శ్రీధర్‌ని చూడగానే వెంటనే చిరునవ్వు నవ్వాడు. ప్రతిగా ''ఏరా! బావున్నావా?'' అంటూ స్టూలు మీద కూర్చున్నాడు శ్రీధర్.

''ఒక్క నిముషం'' అని టీవీలు, స్టీరియో, రికార్డర్లు మొదలైనవాటిని కస్టమర్లకు చూపిస్తూ వివరిస్తున్నాడు సూరి. స్నేహితుడి ప్రవర్తన శ్రీధర్‌కు కొంత ఊరట కలిగించింది.

''హమ్మయ్య! వీడయినా కొంచెం మర్యాద ఇచ్చాడు'' అని సంబరపడ్డాడు శ్రీధర్. ఓసారి చుట్టూ కలియజూసాడు. షాపు చిన్నదయినా నిండా టీవీ సెట్లు, రేడియోలు, స్టీరియో రికార్డర్లు...కొన్ని చిన్నవి, పెద్దవి ఓ దాన్లో కేబుల్ టీవీ, మరో దాన్లో స్టార్ టీవీ, కొన్ని సౌండ్‌తోను, కొన్ని లేకుండాను. స్టీరియోలు ఆపుచేసి ఆన్‌చేసి, ఆన్‌చేసి ఆపుచేసి ఒక్కోసారి అదిరిపోయే శబ్దం! ఇవికాక ఎదురువుగావున్న హోటల్లోంచి పాటల రొద. వెరసి ఎవరు ఏమి మాట్లాడుతున్నారో తెలియని స్థితి. పదినిముషాల తరువాత షాపు రద్దీ తగ్గింది.

''ఏరా! ఎప్పుడొచ్చావ్?'' ఊపిరి పీల్చుకుంటూ అన్నాడు సూరి.

''ఈ రోజు ఉదయం. ఎలా ఉన్నావు?'' ఉత్సాహంతో అన్నాడు శ్రీధర్.


''ఆ... బాగానే ఉన్నాను. ఈ మధ్యనే షాపు డెవలప్ చేసాను. వస్తానుండు'' అంటూ కస్టమర్ వస్తే లేచి వెళ్లిపోయాడు సూరి. నిట్టూర్చాడు శ్రీధర్.

కొన్ని క్షణాల్లోనే మళ్లీ శబ్దాలు మొదలయ్యాయి. శ్రీధర్ అది భరించలేకపోయాడు.

''మా బాబిగాడికి ఛానెల్లు అన్నీ తిప్పేయడం అలవాటురా'' అన్నాడు సూరి దూరాన్నుంచి తనని చూస్తూ.

శ్రీధర్‌కి ఏమీ పాలుపోలేదు. 'ఇక్కడ కూడా కాసేపు ప్రశాంతత లేదురా నాయనా' తనలో తాను గొణుక్కున్నాడు. అసహనంగా లేచి నిలబడ్డాడు. సూరి ఉండమన్నట్లుగా సైగ చేసాడు. అయినా శ్రీధర్‌కి ఉండబుద్ధికాలేదు.

''ఎప్పుడూ ఎవరో వస్తుంటారు. కలుద్దాం'' అన్నాడు సూరి ఆ శబ్దాల హోరులోంచే. శ్రీధర్ తలాడించి చెయ్యి ఊపి బతుకు జీవుడా అనుకుంటూ ఇంటికి నడిచాడు. అప్పటికే చీకటి పడింది.



''ఏరా అబ్బాయ్! ఇంతసేపున్నావ్?'' అంది తల్లి.

''ఏమిటో మన ఊరు ఇదివరకటి ఊరులా లేదు'' అన్నాడు విచారంగా.

''ఏం?''

''ఊరు మారిపోయింది. మనుషులూ మారిపోయారు.''

''మారింది, మారలేదని ఎలా అంటాం. సదుపాయాలూ, సంపాదనలూ పెరిగాయి మరి.''

''ఏమిటో ఊరినిండా టీవీలే. అప్పుడయితే ఇన్నిలేవు.''

''అప్పుడెక్కడున్నాయి? ఈ మధ్యనే పెరిగిపోయాయి. అదేదో కేబుల్ టీవీలంట ఇంటింటికీ అది పెట్టించేసుకున్నారు. ఇరవై నాలుగ్గంటలూ అవే. ఇంట్లోంచి కాలు బయటకి పెట్టట్లేదు. తెలివితేటలతోనే సంపాదించేస్తున్నారు'' అంది సాగదీస్తూ.

''అవును. నిజమే. ఇక్కడ కూడా వ్యాపార ధోరణి వచ్చేసింది. మనుషుల ప్రవర్తనలో కూడా చాలా మార్పు వచ్చింది. బహుశా పట్నపు కృత్రిమం ఇక్కడ కూడా చోటు చేసుకుంటోంది కాబోలు'' అనుకున్నాడు శ్రీధర్ మనసులో.

ఇక దేని గురించీ మాట్లాడాలనిపించలేదు అతనికి. ఒక్క మాటలో చెప్పాలంటే మొత్తం ఊరిమీదే అసహ్యమేసింది. ఆ రాత్రి తల్లితో కలసి భోజనం చేసి పడుకున్నాడేగానీ మనసంతా వికలమైంది.

మరుసటిరోజున భోజనం చేసిన ఇంట్లోనే మంచం వాల్చుకుని పడుకున్నాడు. అప్పుడప్పుడు తల్లితో నగర విశేషాలు వివరిస్తూ పొరుగూర్లోని బంధువుల సమాచారం అడిగి తెలుసుకున్నాడు. శ్రీధర్‌కి ఇక అక్కడ వుండబుద్ధికాలేదు. ఆ రాత్రి బస్సుకే నగరం వెళ్లిపోదామని నిశ్చయించుకున్నాడు.

సాయంకాలం అందరివద్దకు ఆఖరిగా ఒక రౌండు వేద్దామని బయలుదేరాడు. నిన్న వెళ్లిన క్రమంలోనే. ముందుగా పిన్ని ఇంటికి వెళ్లాడు.

ఇప్పుడు కూడా నిన్నటిలాగే అందరూ టీవీ ముందు కూర్చుని చాలా సీరియస్‌గా ఉత్కంఠభరితమైన సీరియల్ చూస్తున్నారు. పిన్ని శ్రీధర్‌ని చూసి ''ఏమిటిరా! నిన్న వచ్చి వెళ్లిపోయావు?'' అని అంటూ మరల టీవీకేసి చూడ్డం మొదలుపెట్టింది.

కొన్ని క్షణాలు మౌనం.

ఇంతలో టీవీ ఆగిపోయింది.

''పోయింది కరెంటు'' అంటూ నిట్టూర్చారు అందరూ.

''కరెంటు అప్పుడే రాదు'' అన్నాడు నవీన్.

''కొవ్వొత్తిని వెలిగించండి'' అంది పిన్ని కంగారుగా.

శ్రీధర్ తృప్తిగా ఊపిరి పీల్చుకున్నాడు.

'హమ్మయ్యా! ఇలా కరెంటు లేకుండా ఉంటే హాయిగా బోలెడన్ని కబుర్లు మాట్లాడుకోవచ్చు. ఇప్పుడయినా వీళ్లు బాగా మాట్లాడతారేమో?'' శ్రీధర్‌కి పైకి చెప్పలేనంత ఆనందం కలిగింది.

''ఏరా శ్రీధర్! ఎలా ఉన్నావు? ఎప్పుడొచ్చావు?''

అంటూ ఆదరంగా పలకరించింది పిన్ని. శ్రీధర్‌కి ప్రాణం లేచివచ్చినట్లయింది ఆ మాటలకు.

''నిన్న వచ్చాను. మీరేమో నిన్న టీవీలో బాగా మునిగిపోయి ఉన్నారు'' అన్నాడు నిష్ఠూరం ధ్వనించేలా.

''ఏముందిరా అబ్బాయ్! టీవీలొచ్చాక అల వాట్లు మారిపోయాయి. అన్నట్లు నగర జీవితం ఎలా వుంది?'' అంది.

''ఏదో ఉంది. బతకడానికి ఖర్చు ఎక్కువ. ఇక్కడిలా అక్కడ చుట్టపు చూపులుండవు. ఎవ రికి వారే!'' అన్నాడు.

''పోనీలే. ఒరే నవీన్! అన్నయ్యకు ఫ్రిజ్ లోంచి మజ్జిగ తెచ్చియ్'' అంది ఆప్యాయంగా. ఆ మాటలకి శ్రీధర్‌కి భోజనం జేసినంత తృప్తి కలిగింది. నవీన్ మజ్జిగ తెచ్చిస్తే గటగటా తాగేసాడు. ఆ తర వాత పెళ్లి గురించి, చుట్టాల గురించీ ఆ మాటా ఈ మాటా పావుగంటసేపు మాట్లాడింది పిన్ని శ్రీధర్‌తో ఊపిరి సలప కుండా. మరోపక్క తమ్ముడు నవీన్, చెల్లాయి రాధ కబుర్లు. ఆ గుడ్డిదీపంలో బుట్ట పట్టలేనన్ని ఊసుల రాశులతో. శ్రీధర్‌కి హృదయం నిండిపోయింది. చెప్పలేనంత సంతోషంతో ఉక్కిరి బిక్కిరయ్యాడు.

ఆ ఆనందంలోంచి తేరుకుని బయటకొచ్చి మామయ్య ఇంటికేసి నడిచాడు. దారిలో చీకటి. లాంతరు వెలుతుర్లో మామయ్య, అత్తయ్య.

''మేనల్లుడు వచ్చాడే! శ్రీధరం! ఏరా ఎలావున్నావు?'' అంటుండగానే అతను అందుకున్నాడు.

''బావున్నా మామయ్యా. నిన్న మీరంతా...'' అని అంటుండగానే అతను అందుకున్నాడు.

''నిన్న నువ్వు వచ్చావు కరెక్టే. కానీ ఈ టీవీలొ చ్చాక క్రికెట్ పిచ్చి నాకూ అలవాటైపోయిందిరా అబ్బాయ్. అదేంటోగానీ ఆ ఆట చూస్తుంటే నాకు వొళ్లు తెలీదంటే నమ్ము. జనాలు కనబడరు ఆ సమయంలో. అందుకే నిన్ను పట్టించుకోలేదు'' అన్నాడు నొచ్చుకున్నట్లుగా.


''పోనీలే. ఉన్నమాట చెప్పావు. అయినా ఈ జబ్బు అంతటా పాకిపోయిందిలే'' అన్నాడు శ్రీధర్.

''అన్నట్లు అక్కడ నీ జీవితం బావుందా? జీతం బాగా వస్తుందా? పెళ్లెప్పుడు చేసుకుం టావు?'' ఉత్సాహంతో ప్రశ్నల వర్షం కురిపించాడు మామయ్య.

''జీతపు జీవితం ఫర్వాలేదు. పెళ్లికి తొందరే ముంది?''

''అన్నట్లు అత్తయ్యా! నీ ఆరోగ్యం బావుందా?'' అని పలకరించాడు శ్రీధర్. ఆమె పూర్వంలాగే ప్రేమగా మాట్లాడింది. భోజనం చేయమన్నారు. అరగంటసేపు ఎన్నో విషయాలు మాట్లాడుకున్నారు మామా అల్లుళ్లు. శ్రీధర్ అనూ హ్యామైన ఆనందాన్ని అనుభవించాడు.

అక్కడ్నుంచి సూరివద్దకు వెళ్లాడు. వెళ్లేటప్ప టికి షాపులో కొవ్వొత్తులు పెట్టుకుని టేబులుమీద




చేతులు ఆన్చి బయటకి చూస్తూ కూర్చుని ఉన్నాడు. శ్రీధర్‌ని చూసిన వెంటనే పలకరించాడు.

''కరెంటులేదు. అందుకే ఫ్రీగా ఉన్నాను'' అన్నాడు తాపీగా.

''అదే మంచిదయింది. లేకుంటే ఇక్కడ వుండలేను. నువ్వు నాతో మాట్లాడలేవు'' అన్నాడు శ్రీధర్ నవ్వుతూ.

అతని నవ్వుతో సూరికూడా శ్రుతి కలిపాడు.

''ఏం చేస్తున్నావు? ఎలా వుంటున్నావు?'' అంటూ సూరి శ్రీధర్‌ని ఎన్నో అడిగాడు. శ్రీధర్ కూడా అతని గురించి ఇతర స్నేహితుల గురించి అడిగి తెలుసుకున్నాడు. చాలాసేపు ఎన్నో ముచ్చట్లు చెప్పుకున్నారు తనివితీరా.

''కేబుల్ టీవీలు వచ్చాక డిమాండ్ పెరిగింది. లోను తీసు కుని టీవీల షాపు పెట్టాను. గిరాకీలు బాగానే వుంటాయి'' అంటూ తన అభివృద్ధి గురించి చెప్పుకొచ్చాడు సూరి. శ్రీధర్ కూడా తన గురించీ, నగరంలో వింతలతోపాటు ఇబ్బందుల గురించి వివరించాడు. సూరి వాటిని ఎంతో ఆసక్తిగా విన్నాడు. అలా ఇరు వురూ ఒకరు చెబుతుంటే మరొకరు ఊ కొడుతూ ఎన్నో విషయాలు మాట్లాడుకున్నారు. అలా మాట్లాడుకుంటుంటే వారికి సమయమే తెలీలేదు.

''మరి నేను వెళ్తాను'' అంటూ లేచాడు శ్రీధర్.

''అప్పుడేనా?'' అన్నాడు సూరి ఉండమ న్నట్లుగా.

''నగరం వెళ్లిపోతున్నాను. కొంతకాలం తరువాత మళ్లీ వస్తాను. అప్పుడు కలుద్దాం. ఇలాంటి ప్రశాంత వాతావరణంలోనే సుమా!'' అంటూ మిత్రుడికి వీడ్కోలు చెప్పి బయటకొచ్చాడు శ్రీధర్. సూరి స్నేహితుని మాటలకు ఫక్కున నవ్వాడు. ఆ నవ్వు అల లుగా శ్రీధర్ వీనుల్ని సోకింది. పులకించిపోయాడు శ్రీధర్.

శ్రీధర్ హృదయం ఆ సమయంలో ఎంతగా ఉప్పొంగిపో యిందంటే గోదావరి వరదంత! వాన వెల్లువంత. అంత చీక ట్లోనూ శ్రీధర్ ముఖంలో వెలుగురేఖ. ఆ కాంతితోనే చీకటిని లెక్క చేయకుండా ఇంటికొచ్చి హాయిగా నిద్రపోయాడు వొళ్లు తెలియకుండా.

★★★

తెల్లారి బారెడు పొద్దెక్కింది. తల్లి లేపగా మెలకువ వచ్చింది శ్రీధర్‌కి. స్నానం ముగించి భోజనం కానిచ్చాడు. తల్లితో సెలవులు లేవని చెప్పి ప్రయాణమయ్యాడు.

సూట్‌కేస్ పట్టుకుని బస్టాండ్‌కేసి దారితీసాడు. నడుస్తుంటే రోడ్డు పక్కన వున్న కరెంటు ఆఫీసు కనిపించింది. చటుక్కున ఏదో ఆలోచన మెరుపులా మెరిసింది. దగ్గర్లోని దుకాణం వద్దకు వెళ్లి మిఠాయి పొట్లాం కొన్నాడు. అది పట్టుకుని కరెంటు ఆఫీసుకి వెళ్లి వాకబు చేసాడు. ఒక వ్యక్తి బయటకి వచ్చి రాత్రి కరెంటు ఎలా ఆగిందీ ఏకరువు పెట్టసాగాడు.

శ్రీధర్ స్వీట్స్ అతని చేతిలో పెట్టి ''చాలా థాంక్స్. కరెంటు కొంతసేపు ఆపినందుకు'' అన్నాడు. ఆ వ్యక్తి తెల్లముఖం వేసాడు అర్థంకాక. అతను తేరుకోకముందే శ్రీధర్ వడివడిగా బస్టాం డుకి నడిచాడు. ఆగివున్న బస్సు ఎక్కి కూర్చు న్నాడు.

''దేశం అభివృద్ధి చెందుతోందని, విజ్ఞాని కంగా ముందుకు పోతున్నామని మురిసిపోతున్నాం గానీ దిగుమతి చేసుకున్న ఈ ఆధునిక సంస్కృతి మాటున మనవైన సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు అణగద్రొక్కబడుతున్నాయి. మానవతా విలువల్ని మనం ఎలా కోల్పోతున్నామో గ్రహించలేకపోతున్నాం. ఇలాగే కొనసాగితే ముందు ముందు మనుషులు ఇంకెలా తయారవుతారో? మనం పురోగమిస్తున్నామా? తిరోగమిస్తున్నామా? శ్రీధర్ ఆలోచనలను పట్టించుకోకుండా బస్సు నగ రంవేపు సాగిపోతోంది!

★

## పెళ్లి బెంగ!



మాధురీ దీక్షిత్ ఈమధ్య మరీ స్లిమ్‌గా తయారైపో వటం చూసిన వాళ్లంతా ''ఏమిటబ్బా అంత సివి యర్ డైటింగ్ చేస్తోందా మాధురి'' అని ముక్కున వేలేసుకుంటున్నారు. ఈ ప్రస్తావన ఎవరైనా తీసుకొస్తే మాధురి కూడా 'డైటింగ్' అంటూ నవ్వేస్తోందట. తార లన్నాక డైటింగ్ మామూలే. కానీ మరీ సన్నబడిపోవాల్సినంత డైటింగ్ అవసరం వుండదు ఎవరికీ. మాధురి వాలకం చూస్తే అది డైటింగ్ మహత్యం కాదని ఏదో బెంగ వల్లే ఆమె అలా సన్నబడిపోతుందనీ ఆమె సన్నిహితుల ఉవాచ. ఆమె బెంగకి కారణం ఏమిటో తెలుసా? 'పెళ్లి'. ఇదిగో అదిగో అంటూ ఆమె పెళ్లి వాయిదా పడుతూనే వుంది. ఏ సంబంధమూ ఖాయం కావడం లేదు. మాధురి అనవసరంగా బెంగపడు తోందిగానీ, కళ్యాణ ఘడియ రావాలేగానీ అలా బెంగపడుతూ కూర్చుంటే పెళ్లయిపో తుందా?

-జె.ఎం.